# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

### మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ 10 మంది నిందితులకు 03 రోజులు ట్రాఫిక్ విధులు

మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారి అద్వార్యమలో ప్రత్యేక తనికీలు నిర్వహించినారు. ది.20.04.2017 తేదిన ఈ తనికీలలో పట్టుబడ్డ 10 మంది నిందితులను 2వ ట్రాఫిక్ పోలీసువారు విజయవాడ గౌరవ 3వ మెట్రోపాలిటన్ న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా ఈ 10 మంది నిందితులకు గౌరవ న్యాయమూర్తి మోటార్ వాహనముల చట్టం 1988 క్రింద సెక్షన్ 185 ప్రకారం 1000 రూపాయలు జరిమానా మరియు 03 రోజులు అనగా ది.21.04.2017 నుండి 23.04.2017 వరకు ఉదయం 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 నుండి 8.00 గంటల వరకు ట్రాఫిక్ విదులను నిర్వర్తించాలని ఆదేశాలు జారీచేసారు.

**మొదటి రోజు** అనగా ది.21.04.2017 ఉదయం 6.00 గంటలకు నిందితులకు ట్రాఫిక్ రూల్స్ మరియు సిగ్నల్స్ పై ట్రైనింగ్ ఇచ్చి, విజయవాడ సిటీలోని అన్ని ముఖ్య ట్రాఫిక్ జంక్షన్ లలో ఉదయం 08 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 04 గంటల నుండి రాత్రి 08 గంటల వరకు ట్రాఫిక్ విధులలో నియమించారు. 1. బి. శివ ప్రసాద్ 2. పి. సురేష్ 3. పి. నరేంద్ర సాయి 4. ఎస్. నారాయణ రావు 5. డి. వెంకట బాలాజీ 6. కే. నాగబాబు 7. పి. ప్రవీణ్ కుమార్ 8. ఆర్. శ్రీనివాసులు 9. సి.హెచ్. వెంకటేశ్వర రావు 10. డి. ప్రవీణ్ బాబు అను వారు ట్రాఫిక్ విదులు నిర్వహించారు.

పత్రిక ప్రకటనలో శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారు మద్యం సేవించి వాహనములు నడపటం మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 185 ప్రకారం నేరమని, దీనికి 2000 రూపాయలు జరిమానా లేదా 6 నెలలు జైలు శిక్ష లేదా రెండును విదించబడును. 03 సంవత్సరముల కాలములో రెండవసారి మద్యం సేవించి పట్టుబడితే 02 సంవత్సరముల జైలు శిక్ష లేదా 3000 రూపాయలు జరిమానా లేదా రెండును విదించబడునని తెలిపారు. మద్యం సేవిచి వాహనం నడపటం నేరము మరియు ప్రమాదకరమని ప్రజలు సహకరించాలని కోరినారు. వరుసగా రూల్స్ అతిక్రమిస్తున్న వారిపై ఆధర్ సెంటర్ మరియు ట్రాఫిక్ డేటా ఆధారముగా కటిన చర్యలు తీసుకుంటామన్నారు తెలిపారు.

@@@